# BOARD OF SECONDARY EDUCATION (TELANGANA)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER

## PAPER – I (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. పార్టు – A & B గరిష్ఠ మార్కులు: 40

సూచన: మీకు ఇచ్చిన 2 గంటల 45 నిమిషాల సమయంలో 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి, మిగిలిన 2.30 గంటలు జవాబులు రాయడానికి కేటాయించారు.

సమయం: 2 గం.15 ని. పార్టు – A మార్కులు: 35

### సెక్షన్ – I

సూచనలు:

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

iii) ప్రతి ప్రశ్నకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి. 7 × 1 = 7

1. 'సేవారంగం' ఇతర రంగాల కంటే భిన్నమైంది. ఎందుకు?

2. 'రుతుపవనారంభం' అంటే ఏమిటి? ఏ రుతుపవనాల వల్ల భారత దేశానికి అత్యధిక వర్షపాతం సంభవిస్తుంది?

3. 'V' ఆకారపు లోయలు, మనదేశంలో ఏ నదుల్లో కనిపిస్తాయి?

కింది పట్టికను చదివి 4, 5 ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.

| కొన్ని రాష్ట్రాల తలసరి ఆదాయం | |
|---|---|
| రాష్ట్రం | 2012లో తలసరి ఆదాయం (రూపాయల్లో) |
| పంజాబ్ | 78,000 |
| హిమాచల్‌ప్రదేశ్ | 74,000 |
| బిహార్ | 25,000 |

4. పై పట్టికను బట్టి వెనుకబడిన రాష్ట్రం ఏది?

5. తలసరి ఆదాయాన్ని ఎలా లెక్కిస్తారు?

6. వ్యవస్థీకృత రంగాన్ని అందరూ కోరుకున్నా, అవ్యవస్థీకృత రంగంలోనే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నారు. అవ్యవస్థీకృత రంగం పాత్రను ప్రశంసించండి.

7. నీటి వినియోగ ప్రణాళికల కోసం ప్రభుత్వ 'నదీ పరివాహక ప్రాధికార సంస్థ" ఉంటే ఎలా ఉపయోగకరంగా ఉంటుంది?

## సెక్షన్ – II

సూచనలు:

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

iii) ప్రతి ప్రశ్నకు 4 – 5 వాక్యాల్లో సమాధానం రాయండి. 6 × 2 = 12

8. భారతదేశ ఉత్తర మైదానాల ఏర్పాటుకు దోహదపడిన హిమాలయ, ద్వీపకల్ప నదులను పేర్కొనండి.

9. ఏదైనా ఒక కుటుంబాన్ని ఉదాహరణగా తీసుకుంటే, అది పేద కుటుంబమా? ధనిక కుటుంబమా? అని ఎలా చెప్పగలం?

10. కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| సంప్రదాయ భారతీయ కాలాలు | | |
|---|---|---|
| రుతువులు | తెలుగు నెలలు (చాంద్రమాన సంవత్సరం) | ఇంగ్లీష్ నెలలు (సూర్యమాన సంవత్సరం) |
| వసంతం | చైత్రం – వైశాఖం | మార్చి – ఏప్రిల్ |
| గ్రీష్మం | జ్యేష్ఠం – ఆషాడం | మే – జూన్ |
| వర్ష | శ్రావణం – భాద్రపదం | జులై – ఆగస్టు |
| శరత్ | ఆశ్వయుజం – కార్తీకం | సెప్టెంబరు – అక్టోబరు |
| హేమంతం | మార్గశిరం – పుష్యం | నవంబరు – డిసెంబరు |
| శిశిరం | మాఘం – ఫాల్గుణం | జనవరి – ఫిబ్రవరి |

i) వేసవి సెలవుల తర్వాత, ఏ తెలుగు నెలలో పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి?

ii) దేని ఆధారంగా రుతువుల విభజన జరిగింది?

www.eenadupratibha.net

**11.** కింది క్లైమోగ్రాఫ్‌లను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ప్రశ్నలు: i) ఏ నెలలో అత్యధిక వర్షపాతం నమోదైంది?

ii) మార్చి, మే నెలల మధ్య అత్యధిక ఉష్ణోగ్రత ఎందుకు ఉంటుంది?

**12.** కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.




ప్రశ్నలు: i) తెలంగాణ రాష్ట్రం ఏ పీఠభూమిలో ఉంది?

ii) నర్మదా నది ఏయే పర్వతాల మధ్య ఉంది?

**13.** నీటి కాలుష్యాన్ని అరికట్టడంపై రెండు నినాదాలు రాయండి.

www.eenadupratibha.net

## సెక్షన్ – III

సూచనలు:

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

iii) ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు ఉంటుంది.

iv) ప్రతి ప్రశ్నకు 8 – 10 వాక్యాల్లో సమాధానం రాయండి. **4 × 4 = 16**

**14.** ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించడం ఉపయోగకరమేనా? ఎందుకో వివరించండి.

**(లేదా)**

ప్రశ్న: భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి మీరు పరిశీలించాల్సిన విభాగాలేవి? వాటి గురించి వివరించండి.

**15.** "నీరు అనేది ప్రవహించే ఉమ్మడి వనరు" అని గుర్తించే చట్టాలు, నియమాలు అవసరం. తాగునీటికి మొదటి స్థానం ఇవ్వడంతోపాటు పొందడం అనేది మానవ హక్కు. భూగర్భజలాల వినియోగంపై పంచాయతీరాజ్ సంస్థలకు నియంత్రణ ఉండాలి.

ప్రశ్న: భూగర్భ జలాల సక్రమ వినియోగానికి కేవలం ప్రభుత్వ చట్టాలు, నియంత్రణ సరిపోతాయని మీరు భావిస్తున్నారా? ఎలాంటి చర్యలు చేపట్టాలని మీరు కోరుకుంటున్నారు?

**(లేదా)**

హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని పిల్లలు చాలా ఉత్సాహంతో బడికి వస్తారు. ఎక్కువమంది పిల్లలకు పాఠశాల అనుభవం ఎంతో సంతోషదాయకంగా ఉంటుంది. చంబా గ్రామంలో 4వ తరగతి చదువుతున్న నేహా "ఉపాధ్యాయులు మమ్మల్ని ప్రేమతో చూస్తారు. పాఠాలు బాగా చెబుతారు". అని చెప్పింది. ఇంకా పై చదువులు చదవాలని పోలీస్, శాస్త్రజ్ఞులు, ఉపాధ్యాయులు కావాలని పిల్లలు కోరుకుంటున్నారు.

పై పేరాను చదివి పిల్లలు పాఠశాలకు వెళ్లడాన్ని మెరుగుపరచడానికి మన రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలపై వ్యాఖ్యానించండి.

**16.** భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడానికి ఏ చర్యలు చేపట్టాలో కొన్ని సూచనలు ఇవ్వండి.

**(లేదా)**

ప్రశ్న: అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో వివరించండి.

www.eenadupratibha.net

**17.** మీకు ఇచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

1) సిమ్లా

2) హివారే బజార్

3) అనైముడి

4) అగ్నిపర్వతాల విస్ఫోటం వల్ల ఏర్పడిన దీవి

జ:



(లేదా)

మీకు ఇచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

1) కుడంకుళం

2) ముస్సోరి

3) జైపూర్

4) తిరువనంతపురం (త్రివేంద్రం)

జ:




www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 5

సూచనలు:

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.

iii) ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానాన్ని ఎన్నుకుని, దాన్ని సూచించే ఆంగ్ల అక్షరాన్ని **(A, B, C, D)** బ్రాకెట్లలో పెద్ద అక్షరంతో రాయండి.

iv) దిద్దిన, చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. $10 \times \frac{1}{2} = 5$

## సెక్షన్ – IV

**18.** కిందివాటిలో ఎక్కువ ఉష్ణోగ్రతలున్న ప్రాంతం ( )

A) ధ్రువప్రాంతాలు B) సమశీతోష్ణమండల ప్రాంతాలు

C) భూమధ్యరేఖకు దగ్గరగా ఉండే ప్రాంతాలు D) భూమధ్యరేఖకు దూరంగా ఉండే ప్రాంతాలు

**19.** కిందివాటిలో తప్పుగా జతపరచింది- ( )

A) రెండు నదుల మధ్యప్రాంతం – అంతర్వేది

B) భారత దేశ దక్షిణ అంచు – ఇందిరా పాయింట్

C) నిమ్నహిమాలయశ్రేణి – సతత హరితారణ్యాలు

D) జమ్మూప్రాంతంలోని కొండలు – మిష్మికొండలు

**20.** కిందివాటిలో సరైంది– ( )

1) వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవు.

2) ఒకరికి అభివృద్ధి అయ్యింది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు.

A) 1, 2 సరైనవి B) 2 సరైంది

C) 1 సరైంది D) ఏదీకాదు

**21.** మీ గ్రామం/పట్టణంలోని బజారుల్లో కొందరు వస్తువులు అమ్ముతూ, చిన్న చిన్న మరమ్మతులు చేస్తూ ఉంటారు. వీరు ఏ రంగానికి చెందిన వారు?

A) ప్రథమ B) ద్వితీయ C) సేవా D) వ్యవస్థీకృత

**22.** రాజస్థాన్‌లో అత్యంత పొడవైన కాలువ- ( )

A) ఇందిరా గాంధీ కాలువ B) నెహ్రూ కాలువ

C) రాజీవ్ గాంధీ కాలువ D) సంజయ్ గాంధీ కాలువ

**23.** రెండు నదుల కలయిక వల్ల ఏర్పడిన నది- ( )

A) సింధూ B) గంగా C) బ్రహ్మపుత్ర D) యమునా

**24.** X: గోదావరి పుట్టిన ప్రదేశం – నాసిక్, త్రయంబకం

Y: కృష్ణానది జన్మించిన ప్రదేశం – మహాబలేశ్వరం

పై వాటిలో సరైంది ఏది? ( )

A) X సరైంది B) Y సరైంది C) X, Y సరైనవి D) రెండూ సరైనవి కావు

**25.** ఎక్కువగా సహజ ప్రక్రియలను ఉపయోగించుకుని వస్తువులను ఉత్పత్తి చేసే రంగం- ( )

A) సేవా రంగం B) ప్రథమ రంగం

C) తృతీయ రంగం D) సమాచార సాంకేతిక రంగం

**26.** పోల్చడానికి వీలుగా అన్ని దేశాల తలసరి ఆదాయాన్ని కింది ఏ దేశ డాలర్లతో లెక్కిస్తారు? ( )

A) ఆస్ట్రేలియా B) కెనడా

C) సింగపూర్ D) అమెరికా

**27.** భూమధ్యరేఖకు దూరంగా ఉండి, శీతాకాలంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్న ప్రాంతం ( )

A) కన్యాకుమారి B) గ్యాంగ్‌టాక్

C) చెన్నై D) ఏదీకాదు

**పార్ట్ – B**

**జవాబులు**

**18-C; 19-D; 20-B; 21-C; 22-A; 23-B; 24-C; 25-B; 26-D; 27-B.**

**రచయిత: బొమ్మిడి నారాయణరావు**

www.eenadupratibha.net